నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

గురువారం 14 డిసెంబర్ 2023
THURSDAY, DECEMBER 14, 2023 | NALGONDA | పేజీలు : 8 PAGES



రైస్‌మిల్ (ఫైల్)

# సీఎంఆర్ లక్ష్యం చేరుకునేనా?

## మిగిలింది 16 రోజులు.. రావాల్సింది 75 వేల మెట్రిక్ టన్నులు

సూర్యాపేట జిల్లాలో కొన్ని మిల్లుల మాయాజాలం

కోట్లాది రూపాయల విలువ చేసే ధాన్యం గోల్‌మాల్

ధాన్యం అమ్మి పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్ చేసి పెడుతున్నట్లు అనుమానాలు

2లో..

రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని బియ్యంగా మార్చడానికి ప్రభుత్వం ప్రతి సంవత్సరం మిల్లులకు అప్పగిస్తుంది. నిర్ణీత గడువు ఇచ్చి సేకరిస్తుంది. సూర్యాపేట జిల్లాలో 2022-23 యాసంగి సీజన్‌కు సంబంధించిన 2,57,849 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) కోసం కొన్ని మిల్లులకు పౌర సరఫరాల శాఖ ఇచ్చింది. 2,09,933 మెట్రిక్ టన్నుల బియ్యం సేకరించాల్సి ఉండగా ఇప్పటివరకు 1,34,933 మెట్రిక్ టన్నులు వచ్చింది. ఈ ఏడాది డిసెంబర్ చివరి నాటికి గడువు ఉండగా మరో 16 రోజుల్లో 75వేల మెట్రిక్ టన్నుల బియ్యం రావాల్సి ఉన్నది. కొన్ని మిల్లుల్లో అవకతవకలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ప్రభుత్వ ఇచ్చిన ధాన్యం విక్రయించుకోగా గడువు ముంచుకొస్తుండడంతో పీడీఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

– సూర్యాపేట, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ)



నల్లగొండ పానగల్‌లో చలిమంటలు వేసుకుంటున్న చిన్నారులు

# చలి పంజా

## ఉమ్మడి జిల్లాలో 17 డిగ్రీలకు కనిష్ఠ ఉష్ణోగ్రతలు

వారం రోజుల్లో 5 డిగ్రీలు తగ్గుదల

అల్పపీడన ప్రభావంతో పెరిగిన చలిగాలులు

స్వెటర్లకు పెరుగుతున్న గిరాకీ

జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్య నిపుణులు

మధ్య పేజీల్లో..

చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్నది. ఉమ్మడి జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. వారం క్రితం 21 డిగ్రీలు ఉండగా నేడు 17 డిగ్రీలకు చేరింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 33 నుంచి 35 డిగ్రీలు నమోదవుతున్నాయి. ఇటీవల వచ్చిన తుఫాన్ ప్రభావంతో చలిగాలులు వీస్తున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. చలికి ఉదయం, సాయంత్రం ఇండ్ల నుంచి జనం బయటికి వెళ్లేందుకు జంకుతున్నారు. మార్కెట్‌లో స్వెటర్ల కొనుగోళ్లు పెరిగాయి. చిన్నపిల్లలు, వృద్ధులు జాగ్రత్తలు పాటించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

– తిరుమలగిరి, డిసెంబర్ 13

# ఓటు నమోదుకు మరో ఛాన్స్

## 2024 జనవరి 1 నాటికి 18 ఏండ్లు నిండే వారికి ఓటు హక్కు



4లో..

లోక్‌సభతో పాటు పలు ఎన్నికల సందర్భంగా ఏర్పాటు

ఈ నెల 20 నుంచి మార్పులు, చేర్పులకు అవకాశం

శని, ఆదివారాల్లో స్పెషల్ డ్రైవ్

ఫిబ్రవరి 8న తుది జాబితా విడుదల

మరికొన్ని నెలల్లో పంచాయతీ, మండల, జిల్లా పరిషత్, పురపాలికలతోపాటు, లోక్‌సభ ఎన్నికలు జరుగనున్నాయి. దాంతో కేంద్ర ఎన్నికల సంఘం మరోమరు ఓటర్ల జాబితా సవరణ చేపట్టేందుకు సిద్ధమైంది. దానితోపాటు 2024 జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏండ్లు నిండిన యువతకు కొత్త ఓటురుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ఈ నెల 20 నుంచి జనవరి 5 వరకు ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు చేపటనున్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో స్వీకరించనున్నారు. జనవరి 22 నుంచి ఫిబ్రవరి 1 వరకు శని, అదివారాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 8న తుది జాబితా విడుదల చేయనున్నారు.

– నేరేడుచర్ల, డిసెంబర్ 13

# ఉపాధి కోల్పోతున్నాం.. సర్కారే ఆదుకోవాలి

మహా లక్ష్మి పథకంతో రోడ్డున పడుతున్నాం

వందలాది కుటుంబాల పొట్ట కొట్టొద్దు

హాలియాలో ఆటో డ్రైవర్ల ఆందోళన

భారీ ర్యాలీ, ధర్నా

2లో..



హాలియాలో ఆటో డ్రైవర్ల నిరసన ర్యాలీ

# తల 'సిరి' భేష్

రాష్ట్ర తలసరి ఆదాయంలో ఆరో స్థానంలో యాదాద్రి జిల్లా



స్థూల జిల్లా దేశీయోత్పత్తిలో నల్లగొండకు ఐదో స్థానం

ఎట్ ఏ గ్లాన్స్ రిపోర్ట్‌లో వెల్లడి

8లో..